


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 255. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.28.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## ఎన్నికలు సకాలంలో ఎందుకు నిర్వహించలేదు?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్‌ను హైకోర్టు కోరింది. మున్సిపల్ సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసిన ప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియజేయాలని ఆదేశించింది. గత మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్‌లు చర్యలు తీసుకోవడం లేదంటూ అదే మున్సిపాల్టీలోని నటరాజ్‌నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు సముందర్ పెల్లి రాజేందర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.విజరుసేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని చెప్పేందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను జులై 11కి వాయిదా వేశారు.

ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు : హైకోర్టు తీర్పు

హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి గతంలో 3.7 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. భూమిని కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవోను రద్దు చేసింది. ఐఏఎంసీ నిర్వహణకు రూ.3 కోట్ల నిధులను కేటాయింపునకు వెలువడిన మూడు జీవోలను ఆమోదించింది ఐఏఎంసీకి 3.70 ఎకరాల భూమి, నిర్వహణ నిమిత్తం ఆర్థిక సాయంగా రూ. మూడు కోట్ల చెల్లింపులకు విడుదల చేసిన మూడు జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యంక్గట శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే 83/1లో 3.70 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో 126ను జారీ చేసింది. ఐఏఎంసీ నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఏటా రూ.3 కోట్ల నిధుల విడుదలకు సంబంధించిన జీవోలు 76, 6, 365ను కూడా జారీ చేసింది. వీటిని కొట్టేయాలంటూ అడ్వొకేట్లు వెంకట్రామిరెడ్డి, కోటి రఘునాథరావు వ్యక్తిగత హోదాలో పిల్స్ వేశారు. దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో.. ల్యాండ్ రెవెన్యూ రూల్స్ 1975 నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించి భూకేటాయింపు చేసింది, ఐఏఎంసీ కంపెనీల చట్టం కింద నమోదు కాలేదు. దీని ప్రకారం కూడా భూకేటాయింపు చెల్లదు. ప్రభుత్వ భూమిని ప్రయివేట్ సంస్థకు ఉచితంగా బదిలీ చేయడానికి వీల్లేదు. నిధుల కేటాయింపు సబబే. అయితే, ఆ నిధుల కేటాయింపులను ఐదేండ్ల తర్వాత కూడా కొనసాగించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. నిధుల కేటాయింపు చేస్తున్నప్పటికీ ఐఏఎంసీ పనితీరు సంతృప్తికరంగా లేదు. గత 4 సంవత్సరాలు ఐఏఎంసీ పని తీరు ఆశాజనకంగా లేదు. ఇందుకు కేసుల పరిష్కార లెక్కలే నిదర్శనం. గత జనవరి నాటికి 15 ఆర్బిట్రేషన్ కేసులను నిర్వహిస్తే అందులో 11, మీడియేషన్ కేసులు 57కిగాను 17 చొప్పున కొలిక్కి వచ్చాయి. దీనికితోడు ఐఏఎంసీ ట్రస్ట్ బోర్డు తమ ఆస్తులను విక్రయించేందుకు వీలుగా నిబంధన 6(డి) చేర్చడం తీవ్రమైన విషయం. ఇలాంటి నిబంధన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3.7 ఎకరాలను ఉచితంగా ఇవ్వడం చెల్లదు. ప్రభుత్వం నుంచి ప్రయివేటు సంస్థ అయిన ఐఏఎంసీ శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సాయం పొందకూడదు. ఐదేండ్ల తర్వాత ఆర్థిక సాయం కొనసాగించాలో లేదో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఆలోచన చేయాలి..




అని కోర్టు చెప్పింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది ఎస్.సత్యంరెడ్డి వాదిస్తూ, కోట్ల రూపాయల విలువైన 3.70 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఐఏఎంసీకి కేటాయించడం దారుణం. దీనివల్ల రాష్ట్రానికి తీరని నష్టం. ప్రయివేటు ట్రస్ట్‌కు నిబంధనలకు విరుద్ధంగా నిధులను కేటాయించడమేగాకుండా నిర్వహణకు నిధులు కేటాయించడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని న్యాయవాదులు వాదించారు. ఐఏఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదిస్తూ, ప్రజాప్రయోజనాల కోసమే ప్రభుత్వం భూమి/నిధులు ఇచ్చిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే.. కోర్టులపై కేసుల భారం తగ్గుతుందని, ఇందులో ప్రజాహితం ఉన్నందునే ప్రభుత్వం భూమి/నిధులు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుందన్నారు. కోర్టులపై కేసుల పెండెన్సీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పరిష్కార వివాదానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఐఏఎంసీ ట్రస్ట్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయశాఖ మంత్రితోపాటు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తులు ట్రస్టీలుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్లోఒక్క రూపాయి దుర్వినియోగం కాలేదన్నారు. ఈ విధంగా గత జనవరి 28న జరిగిన తుది వాదనల తర్వాత పిటిషన్లను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.

జస్టిస్ రాధారాణికి హైకోర్టు వీడ్కోలు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఫస్ట్ కోర్టు హాల్లో వీడ్కోలు సమావేశం జరిగింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోరు పాల్ అధ్యక్షతన న్యాయమూర్తులు సమావేశమయ్యారు. ఆమె సేవల్ని ఏసీజే కొనియాడారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి , అడిషనల్ సొలిసిటర్ జనరల్ నర్సింహ శర్మ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు, బార్ కౌన్సిల్ చైర్మన్‌ఏ.నరసింహారెడ్డి, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్‌కుమార్, ఏఏజీలు ఇమ్రాన్‌ఖాన్, తేరా రజనీకాంత్‌రెడ్డి, హైకోర్టు అడ్వొకేట్ అసోసియేషన్(హెచ్‌సీఏఏ) అధ్యక్షుడు జగన్, సిబ్బంది పాల్గొన్నారు. జస్టిస్ రాధారాణి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గిగ్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు గిగ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, వారి కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంపై ఆలోచిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని నాలుగున్నర లక్షల గిగ్ కార్మికుల కోసం ఒక చట్టం కూడా చేయబోతున్నామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గిగ్ వర్కర్ల కోసం ఇప్పటికే రాజస్తాన్, కర్నాటక రాష్ట్రాల్లో చట్టాలున్నాయని గుర్తుచేశారు. గిగ్ వర్కర్ల హక్కుల అమలు చట్టం రూపకల్పన కోసం




పబ్లిక్ డొమైన్‌లో చర్చ పెట్టగా 66 సలహాలొచ్చాయన్నారు. ఇటు గిగ్ వర్కర్లతోనూ, అటు యాజమాన్యాలతోనూ చర్చించి మెరుగైన చట్టాన్ని రూపొందిస్తామని హామీనిచ్చారు. గిగ్ వర్కర్లు సరఫరా చేసే ఉత్పత్తులపై ఒకటెండ్రు శాతం సెస్ వసూలు చేసి బోర్డు ద్వారా వారి సంక్షేమం కోసం ఖర్చుచేయడంపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. వారికి కనీస వేతనం దక్కేలా, సమాజంలో గుర్తింపు దక్కేలా చట్టంలో రూపొందిస్తామని హామీనిచ్చారు.

## దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పీవీ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్క రణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం లోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారనీ, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే



ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని తెలిపారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్టు సీఎం తెలియజేశారు. రాష్ట్రంలో గురు కుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజక వర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని గుర్తుచేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.


## డేంజర్ జోన్‌లో మంజీరా బ్యారేజీ

మెదక్ :అమృత్ తెలంగాణ: ఎంతో చరిత్ర కలిగిన మంజీరా బ్యారేజీ డేంజర్ జోన్‌లో పడింది. డ్యాం భద్రత, పరిరక్షణ బాధ్యతను ఇరిగేషన్ శాఖ విస్మరించింది. ప్రభుత్వాలు సైతం కొత్త ప్రాజెక్టులతో పాత ప్రాజెక్టుల్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యం ఖరీదుగా మంజీరా డ్యాం కూడా మేడిగడ్డ తరహాలోనే బరాజ్ అప్రాన్ కొట్టుకుపోయి దిగువ భాగంలో గుంతలు పడ్డాయి. క్రస్ట్ గేట్లకు మరమ్మతుల్లేని ఫలితంగా అవన్నీ తుప్పు పట్టిపోయాయి. గత సీజన్ వరదల్లో 8వ గేట్ మొరాయించింది. సుమారు 15 కిలోమీటర్ల మేర చెట్లు పెరగడం వల్ల కట్టలు బలహీన పడ్డాయి. ఫలితంగా స్పిల్‌వే కొంత మేర దెబ్బతిన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల నిర్వహణపై నివేదిక ఇవ్వాలని కోరడంతో స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ బృందం అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. అయినా ఇంత వరకు ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తే మరింత ప్రమాదం జరిగే అవకాశముందని నిపుణులు హెచ్చ రిస్తు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని డ్యాం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ ఇతర ప్రాంతాల్లో తాగునీరు వనరుగా మంజీరా ప్రాజెక్టు ఉంది. హైదరాబాద్ నగర ప్రాంత ప్రజ లకు నిత్యం 100 మిలియన్ గ్యాలన్ల రక్షిత మంచి నీటిని అందిస్తుంది. 300 రకాల పక్షులు, 700 ముగ్గర్ మొసళ్లకు నిలయంగా ఉంది. వన్యప్రా ణుల అభయారణ్యంగా తెలంగాణలో మొట్టమొ దటి రామ్‌సర్ చిత్తడి నేలగా గుర్తింపు పొందేంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు నిర్వహణ పట్ల ఇరిగేషన్ అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి.

కొట్టుకుపోయిన మంజీరా డ్యాం అప్రాన్

మంజీరా బరాజ్ నుంచి విడుదలైన వరద ఉధృతికి డ్యామ్ దిగువన రక్షణగా ఏర్పాటు చేసిన అప్రాన్ కొట్టుకుపోయింది. అప్రాన్‌కు సంబంధిం చిన కాంక్రీట్ కొట్టుకుపోవడంతో బరాజ్ దిగువన భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. మిగిలి ఉన్న అప్రాన్ భాగం కూడా ఎప్పుడైనా కొట్టుకుపోయే ప్రమాదముంది. బరాజ్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టకపోతే భవిష్యత్‌లో తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఎదుర్కొవాల్సి వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు దిగువన ఉన్న అప్రాన్ వరద ధాటికి కొట్టుకుపోయింది. ఆ తర్వాత కాలంలో మేడిగడ్డ బరాజ్ కుంగిపోయింది. మిగిలిన రెండు బరాజ్‌లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదే తరహాలో మంజీర బరాజ్ నుంచి విడుదలయ్యే వరద ఉధృతికి దిగువభాగంలో నిరంతరం బరాజ్‌కు నష్టం కలిగించే ప్రమాదముంది. ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయకపోతే ముప్పు తప్పదని, కోత క్రమంగా పెరిగి డ్యామ్ వరకు విస్తరించడం ద్వారా డ్యామ్ భద్రతకే ముప్పు వాటిల్లే అవకాశముందని నిపుణులు సూచించారు. బరాజ్ మట్టి కట్టలపై పెద్ద ఎత్తున 1.5 కిలో మీటర్ల మేర దట్టమైన తుమ్మ చెట్లు పెరిగాయి. చెట్ల వేర్లు చొచ్చుకుపోయి బరాజ్ మట్టి కట్టలు బలహీన పడ్డాయి. అదే విధంగా ఏండ్ల తరబడి ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో గేట్లు తుప్పు పట్టాయి. గతంలో వరదల సమయంలో 8వ గేటు మొరాయించింది. స్పిల్‌వేలోని కొంత భాగం కూడా దెబ్బతినదంతో అది మరింత పాడయ్యే అవకాశముంది.



సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనానికి సిఫారసు

మంజీరా డ్యామ్‌కు సంబంధించి బరాజ్ దెబ్బతినడంతో నేషనల్ డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం ఎస్‌డీఎస్ఓ నిపుణుల బృందం ఇటీవల మార్చి 22న పరిశీలించింది. డ్యామ్‌కు సంబంధించిన సమగ్రమైన పరిశీలన చేసిన బృందం పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. బరాజ్ మట్టి కట్టలపై చెట్లున్నాయని, అందువల్ల తాము కొంత పరిశీలించ లేకపోయామని కమిటీ తన నివేదికలో పేర్కొంది. మంజీర బరాజ్ పియర్లు దూరం నుంచి ధృఢంగానే కనిపిస్తున్నా సూక్ష్మంగా పరిశీలిస్తే మాత్రం వాటికి పగుళ్లువచ్చినట్టు గుర్తించింది.

తట్టుకోలేని వరద ఉధృతితోనే ఇలా జరిగిందని నిపుణుల బృందం అధికారులు తెలిపారు. రాతి ఆనకట్ట కావడంతో స్టీల్, కాంక్రీట్‌తో నిర్మించిన ఆనకట్టలకు ఉండే ధృఢత్వం ఉండదని అభిప్రాయపడ్డారు. సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనం చేయాలని సిఫారసు చేశారు.

మంజీరా బ్యారేజీ రిపేర్లు చేయిస్తాం : రాహుల్ బొజ్జ

మంజీరా బ్యారేజీకి పగుళ్లు లేవని ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ అన్నారు. మంజీరా ప్రాజెక్టును, ప్రాజెక్టు కింద ఉన్న అప్రాన్, కట్టను ఆయన శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాహుల్‌బొజ్జా మాట్లాడుతూ.. బ్యారేజీ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఆధీనంలో ఉందనీ, ఈ ప్రాజెక్టును హైదరాబాద్ తాగునీటికి మాత్రమే ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు బ్యారేజీలో పగుళ్లు ఉన్నాయని ఎక్కడా చెప్పలేదన్నారు. అప్రాన్ నిర్మాణానికి, చిన్న చిన్న మరమ్మతుల కోసం రూ.3 కోట్లతో హెచ్‌ఎండబ్ల్యూఎస్ వాళ్లు అంచనా వేశారన్నారు. ప్రతి ఏటా రిపేర్ల కోసం నిధులిస్తున్నామని తెలిపారు.

నిర్వహణా లోపాలపై విచారణ జరపాలి

మంజీర బ్యారేజీ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్లే డ్యామ్‌కు పగుళ్లు వచ్చాయి. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు తక్షణమే శాశ్వత మరమ్మతులు చేయాలి. బ్యారేజీ నిర్వహణను ఇరిగేషన్ అధికారులు గాలికి వదిలేశారు. డ్యామ్‌కు తీవ్ర నష్టం వాటిల్లిన తర్వాత ఏమీ చేయలేమని చేతులెత్తేయడం తప్ప ప్రభుత్వం ఏమీ చేయలేదు. ప్రాజెక్టుల నిర్వహణకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం, నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల కూడా ఇలాంటి నష్టాలే ఏర్పడతాయి.

## హామీలు అమలు చేయలేక డైవర్షన్ రాజకీయాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తూ రోజుకో కొత్త కథతో ముందుకొస్తున్నదని బీజేపీ ఎంపీ ఎం.రఘునందన్‌రావు విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం పథకాలకు ఎప్పుడు కూడా వ్యక్తుల పేర్లు పెట్టలేదని చెప్పారు. ఇందిరమ్మ పేరు చెబితేనే చీకటి రోజులు గుర్తొస్తాయని కూడా కాంగ్రెస్ నేతలకు అవగాహన లేకుండా పోయిందని విమర్శించారు. జీహెచ్‌ఎంసీలో తాగునీటి, డ్రెయినేజీ సమస్యలు తీవ్రరూపం దాల్చాయనీ, కొత్త కాలనీల్లో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కొత్త రేషన్‌కార్డులు, కొత్త పెన్షన్లు లేవన్నారు. ఒక గ్రామాన్ని ఎంపిక చేసి



గ్రామ సభ పెట్టి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు వచ్చాయా? లేదా? అనే దాన్ని తేల్చుదామని సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైందని ప్రశ్నించారు. దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ గురైందని డీజీపీకి ఫిర్యాదు చేసినా సిట్ ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నించారు. అప్పుడున్న డీజీ, ప్రభుత్వ పెద్దలు చెప్తే ఫోన్లు ట్యాపింగ్ చేయించామని ప్రభాకర్‌రావు చెబుతున్నారనీ, అదే రాసి ఎందుకు రిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిలాఖత్ అయ్యి ప్రజలను ఆగం చేస్తున్నాయని ఆరోపించారు. ఇటీవల తనకు బెదిరింపు కాల్ రావడంపై డీజీపీ, సంగారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశాననీ, నార్సింగ్ ఎస్‌హెచ్‌ఓకు కంప్లైంట్ ఇచ్చానని తెలిపారు. తాము ప్రజల్ని పాలించటానికి కాదు, సేవ చేయడానికి వచ్చామనీ, ఎవ్వరికీ భయపడబోమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అవసరమున్నప్పుడే జై తెలంగాణ గుర్తుకొస్తుందని దెప్పిపొడిచారు.

## టెన్త్ సప్లిమెంటరీలో 73.35 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 42,834 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, 38,741 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. వారిలో 28,415 (73.35 శాతం) ఉత్తీర్ణత పొందారని తెలిపారు. వారిలో 23,976 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా, 17,034 (71.05 శాతం) మంది పాసయ్యారని పేర్కొన్నారు. 14,765 మంది బాలికలు పరీక్షలు రాస్తే 11,381 (77.08 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. బాలురు కన్నా బాలికలు 6.03 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. రాష్ట్రంలో జనగామ జిల్లా వంద శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ జిల్లా నుంచి 75 మంది పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారని వివరించారు. 55.90 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి సంగారెడ్డి జిల్లా చివరిస్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ జిల్లా నుంచి 195 మంది పరీక్షలు రాస్తే, 109 మంది ఉత్తీర్ణత పొందారని పేర్కొన్నారు. కొంత మంది విద్యార్థుల ఫలితాలను విత్ హెల్డ్‌లో పొందుపర్చామని తెలిపారు. వారి ఫలితాలను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను

రీకౌంటింగ్ దరఖాస్తు గడువు జులై 7

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైన విద్యార్థులు మార్కులను తిరిగి లెక్కించడం (రీకౌంటింగ్) కోసం దరఖాస్తు గడువు వచ్చేనెల ఏడో తేదీ వరకు ఉందని కృష్ణారావు పేర్కొన్నారు.

ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా చలానా ద్వారా చెల్లించి దరఖాస్తులను నేరుగా కానీ, పోస్టు ద్వారా కానీ తమ కార్యాలయాలనికి పంపించాలని సూచించారు.


# గాంధీ ప్రతిష్టన్ గాంధీ ప్రతిష్ట గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ మహిళా యువజన రాష్ట్ర అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక నియామకం....

## రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేత..

## గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం కృషి చేస్తా.. బొమ్మ ప్రవల్లిక...






GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION DEPARTMENT

From
Smt I. Vijaya Kumari, M.A, B.Ed
District Educational Officer.
Medchal – Malkajgiri District.

To
Principal/Correspondent
Sri Chaitanya High School
Dammaiguda Branch, Dammaiguda,
keesara Mandal,
Medchal – Malkajgiri Dist

Lr.No.Spl/ Fee Concession /2025, Dated: 24.06.2025.

Sub:- Pvt.Unaided- Fees Concession - Req-Reg.

Sir/Madam,

I am herewith forwarding the details of Children whose Parent is well known Staff i.e. B.Amarendra is requested to provide Fees Concession to his Children at your institution for the academic year 2025-26.

The details of the candidates are as follows.

| S.No. | Name of the Student | Father's Name | Class |
|---|---|---|---|
| 1 | B.Prashanth Narayan | B.Amarendra | 6th Class |

Therefore, I request you to consider Admission &Fee concession to the above student for the academic year 2025-2026

District Educational Officer
Medchal-Malkajgiri District

అమృత్ తెలంగాణ హైదరాబాద్ ప్రతినిధి ఫ గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కలసాని సంజయ్ రెడ్డి లు హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లోనీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొమ్మ ప్రవల్లికను తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కి ప్రపంచవ్యాప్తంగా 50 లక్షలకు పైగా అభిమాన గణం ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను ప్రపంచ, దేశ రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా ముందుకెళు తున్నామని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ ఆనాడే మహిళలకు పెద్దపీట వేశాడని మహిళలకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత జాతిపిత గాంధీజీ దే అని గున్న రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ ప్రవల్లిక మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతపరిచి, గాంధీజీ చేసిన త్యాగాలను ప్రజలందరికీ విస్తృత పరుచుతానని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తోని పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి గాంధేయవాదాన్ని తీసుకెళ్లి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్తానని ప్రవల్లిక పేర్కొన్నారు. నాకు సహకరించిన పెద్దలు గున్న రాజేందర్ రెడ్డి, ప్రాణాల ప్రభాకర్ రెడ్డి, కలసాని సంజయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, స్టేట్ కోఆర్డినేటర్, ప్రభాకర్ గాంధారి, రాష్ట్ర అధికార ప్రతినిధి, రవితేజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా లక్కాకుల వేణుగోపాల్, శశాంక్ రెడ్డి పాల్గొన్నారు

# జీవితం విలువైనది మరియు చిన్నది దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు

**మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన 5 K Run విజయవంతం.**
**మాదక ద్రవ్యాలు జీవితాన్ని, భవిష్యత్తు ను నాశనం చేస్తాయి**
**జీవితం నలుగురికి ఉపయోగ పడేలా జీవించాలి**
**ప్రతీ రోజు ఒక గంట వ్యాయామం, మంచి సన్మార్గంలో పయనించేల చేస్తుంది**
**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించిన 5K రన్**
**విజేతలకు 15 మందికి సైకిల్లు, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందజేత**
**ఉస్తాహంగా పాల్గొన్న ఎంఎల్ఎ లు ,జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఒ**
**పట్టణం లోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు**
**యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అధికారుల పిలుపు**


జెండా ఊపి ప్రారంభించిన ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు





హాజరైన చిన్నారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేతృత్వంలో ఈరోజు ఉదయం 7 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా 4000 యువత విద్యార్థులతో భారీ ఎత్తున 5K Run నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలంగాణ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారు పాల్గొని 5 K RUN ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎం ఎల్ ఎ లు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి గారు మాట్లాడుతూ జీవితం విలువైనది చిన్నది దానిని నలుగురికి ఉపయోగ పడేలా జీవించాలి అని తెలిపారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అభివృద్ధి చెందేలా ఎదగ వచ్చని తెలియజేశారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. మొదటగా నో డ్రగ్స్ అనే నినాదంతో ఏర్పాటు చేసిన బోర్డుపై సంతకం చేసి తన వంతు పాత్ర పోషించడం జరుగుతుందని తెలిపారు. 5K రన్ ను మంత్రిగారు ప్రజా ప్రతినిధులు మరియు ఉన్న జిల్లా అధికారులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. తదుపరి స్వయంగా 5K రన్ ను పూర్తి చేసి విజేతలుగా నిలిచిన మొదటి 15 మంది విద్యార్థులకు సైకిలను బహుమతులుగా అందజేశారు. పట్టణంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద మొదలైన ఈ పరుగు కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్ ,నేతాజీ చౌక్, మీదుగా అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేకంగా కేటాయించిన టోకెన్లు గ్రహించి తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ముగిసింది. విజేతలుగా నిలిచిన పదిమంది పురుషులకు, ఐదుగురు మహిళలకు అతిథులు అందరూ కలిసి సైకిల్ బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లను సైతం అందజేశారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదిగ ద్రవ్యాలు జీవితాన్ని కుటుంబాన్ని నాశనం చేస్తాయని వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలియజేశారు. జిల్లాలో గంజాయిని నిర్మూలించేందుకు జిల్లా పోలీసు వ్యవస్థ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. గంజాయి సేవించడం పండించడం చట్ట వ్యతిరేకం ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరాలని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేకంగా డి అడిక్షన్ సెంటర్ల ద్వారా బాగు చేయవచ్చని తెలిపారు. రిమ్స్ నందు మరియు డవ్ సెంటర్ వద్ద మత్తు పదార్థాలకు బానిసైన వారి కి ప్రత్యేక వైద్యం అందజేయబడుతుందని తెలిపారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు పట్టణ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ : ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ .




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ ఆదిలాబాద్ నందు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను చేయడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత మేడం గారు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు ద అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల కోఆర్డినేటర్ డాక్టర్ k. రమేష్ , ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# మావల టు టూరిజన్ని అభివృద్ధి పథంలో చేస్తా మంత్రి జూపల్లి కృష్ణారావు






చెట్టుకు నీరు పోస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ లో ఎకో టూరిజం అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశం ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం మావల హరితవనంలో మంత్రి మొక్కలు నాటారు. అంతకుముందు టూరిజంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షించారు. టూరిజం అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. కలెక్టర్ రాజర్షిషా,

ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్లి డీఎఫ్ఓ బాజీరావు తదితరులున్నారు

# జిల్లా ఆరోగ్య వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా పర్యటనలో భాగంగా నిర్మల్‌కు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా. ఆయేషా మస్రత్ ఖానం కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లు కలెక్టర్ ఛాంబర్ లో పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య వ్యవస్థ, నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, అలాగే భవిష్యత్‌లో చేపట్టవలసిన అంశాలపై సమగ్రంగా చర్చించారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి సంఘాల నాయకులు ,ఆదివాసి పెద్దల తో జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రొబేషన్ & ఎక్సైజ్, పర్యాటన & సంస్కృతి పురావస్తు శాఖామాత్యుల అధ్యక్షతన సమావేశం



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ కొమురంభీం కాంప్లెక్స్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి సంఘాల నాయకులు ,ఆదివాసి పెద్దల తో జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రొబేషన్ & ఎక్సైజ్, పర్యాటన & సంస్కృతి పురావస్తు శాఖామాత్యుల ఆధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అదిలాబాద్ కొమురంభీం ఆసిఫాబాద్, అని జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి, dfo, ఆదివాసి సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి 49 జీ ఓ పై మాట్లాడుతూ గెజిట్ ఇస్తేనే 49 జి ఓ అమలవుతుందని, గెజిట్ ఆపివేయడం జరిగిందనీ ఎవరు కూడా దీనిపై ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు ఆదివాసీలకు GO 49 నుండి వచ్చే ఇబ్బందులు మీ హక్కులపై అర్థమయ్యే విధంగా వివరణ ఇవ్వడం జరిగిందని,ఎవరి భూములు వారు దున్నుకోవచ్చని ఈ జీవో కూడా దానికి సంబంధించినది కాదన్నారు . గెజిట్ విడుదల కాకుండా జీవో అమలు కాదని ,ఇప్పటివరకు గెజిట్ విడుదల చేయలేదన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు, ఆదివాసి, ఇతర నాయకులు, అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని , త్వరలోనే హైదారాబాద్ లో తన కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు. మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. జీ.ఓ 49 పై పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు, తదితరులు తమ సమస్యలను మంత్రికి వివరించారు.అంతకుముందు 13 .70 కోట్లతో నిర్మించ తలపెట్టిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను వంద పడకల ఆసుపత్రి గా ఆధునీకరణ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిండు నూరేళ్ళ జీవితం లో రోగాలు రాని పరిస్థితి రావాలని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలనీ, అనారోగ్యానికి గురై ఆసుపత్రు లో లక్షలు వేచిస్తున్నారని అన్నారు.రోగలబారిన పడకుండా ఆసుపత్రికి రాని వారి సంఖ్య పెరగాలని అన్నారు . వైద్యాధికారులు, టెక్నీషియన్ సిబ్బంది కొరత ఉన్న సమస్యను హెల్త్ మినిష్టర్ దృష్టికి తీసుకు వెళతానన్నారు.

# అధైర్య పడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

మల్హార్ రావు : అమృత్ తెలంగాణ: అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారభించారు. అనంతరం తాడిచర్ల, కిషన్ రావు పల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొబ్బిలి కౌసల్యతోపాటు పలువురు మృతుల కుటుంబాలను ఓదార్చి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# రెండవ రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన..

**ఆదిలాబాద్ రిమ్స్ లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.**

**మావల పార్కుతో పటు జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మంత్రిగారితో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి**




రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ తో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



మావుల పార్కులో మంత్రి జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జిల్లా పర్యటన రెండవ రోజు బిజీ బిజీగా సాగింది. మంత్రిపర్యటనలో వారివెంట తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ముందుగా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని మంత్రి సందర్శించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలు, పారిశుధ్యం, డాక్టర్ల వివరాలను, అందుతున్న సేవలపై రిమ్స్ డైరెక్టర్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రతీ రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వీధివ్యాపారుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. వెంటనే అటు ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా,ఇటు వీధివ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , మున్సిపల్ చైర్మన్ రాజు లను మంత్రి ఆదేశించారు. అనంతరం మావల పార్కును సందర్శించి సహజసిద్ధమైన చెరువును అభివృద్ధి చేసేలా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అడవుల జిల్లా ఆదిలాబాద్ జిల్లా లో టూరిజం కేంద్రాలని గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాలో పర్యాటకానికి సంబంధించి, జలపాతాలు పార్కుల అభివృద్ధికి తగు నివేదిక తయారు చేయాలని ఆదిలాబాద్ DFO ప్రశాంత్ బాజీరావు పాటిల్ కు సూచించారు. ఇక్కడి ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందితే రాష్ట్రంనుండే కాకుండా దేశ నలుమూలలనుండి పర్యాటకులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మంత్రిగారితో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ , ఎంపీ గోడం నగేష్, డిఎస్పీ జీవన్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు వేణుగోపాలాచారి, ఆసిఫాబాద్, సిర్పూర్, ఆదిలాబాద్ ఇంచార్జ్ లు శ్యాం నాయక్, రావి శ్రీనివాస్, కంది శ్రీనివాస్ రెడ్డి లు, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అక్షయ్, రేండ్ల రాజన్న, దినేష్, సమీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటాం: మంత్రి జూపల్లి





సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరిగిందని, దశలవారీగా ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో రైతు భరోసా పథకం 100 శాతం అమలైందని వెల్లడించారు. అలాగే, పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని ప్రభుత్వ పథకాలను అర్హులైన పేద ప్రజలందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వికలాంగుల సౌకర్యార్థం అలిమ్కో సంస్థ ద్వారా రూ. 1.21 కోట్లు విలువ చేసే ఉపకరణాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో 2632 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారు. వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొత్తం 1,62,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రజల భూ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభాజాతి చట్టం అమలులో భాగంగా గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా దాదాపు 65 లక్షల మొక్కల నాటేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. అలాగే మహిళా సంఘాలకు రూ. 133 కోట్ల రుణాల చెక్ ను అందజేశారు. డ్రగ్స్, వైద్య ఆరోగ్యశాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. అలాగే దివ్యాంగులకు ట్రై సైకిళ్లు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ ప్రాంగణం లో ఫుడ్ వెస్టేజ్ కంపోస్టింగ్ యంత్రాన్ని రిబ్బన్ కత్తిరించి మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో నిర్మల్ ముధోల్ ఖానాపూర్ ల శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెద్మా బొజ్జు పటేల్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పలు పథకాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య మెరుగుదలకు అధికారులు కృషి చేయాలి



భువనగిరి :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ బడుల్లో, కళాశాలలో ఉన్నతమైన విద్య ప్రమాణాలు పెంచేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్ , జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడారు. 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్, పాఠశాలలో ఎక్కువగా అడ్మిషన్లు జరిగేలా చూడాలని కోరారు. అందుకు జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు నిబద్ధతతో పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వము విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తునందున అదే దిశగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన విద్యా వ్యవస్థల్లో ఎలాంటి మార్పులు రావాలి, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. దానికనుగునంగానే బోధన చేయాలన్నారు. వారానికి ఒక్కసారి స్లిప్ టెస్ట్ లు పెట్టాలన్నారు. పరీక్షల సమయానికి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా ఇప్పటి నుండే స్లిప్ టెస్ట్ లు పెడుతూ వారు చదివే విధానాన్ని గమనిస్తూ ఉండాలి అన్నారు. విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు , కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు.

# గ్రామ గ్రామాన జూలై 07న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం..

**30 ఏళ్ల పోరాటానికి అండగా ఉన్న సమాజంలోని పెద్దలను, ప్రతినిధులను సన్మానిద్దాం..**

**అరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్పీఎస్ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈరోజు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గడియార్ గర్, ఇంద్రనగర్ మరియు మావల మండల కేంద్రంలో జెండా గద్దెల ఏర్పాట్లను పరిశీలిస్తూ పర్యటిస్తూ... ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7 తేదీన 31 సంవత్సరాలు గడుస్తున్నాయి,, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం, ఎస్సీ ల వర్గీకరణ సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగింది అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘమైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో మానవీయకోణంతో ప్రభుత్వాలతో విరోచితమైన పోరాటాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు వికలాంగులు వితంతువులు, పెన్షన్ల పెంపుతో పాటు, 6 కిలోల బియ్యం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడు కోసం, మహిళలపై రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకై, ఇలా చెప్పుకుంటూ పోతే సమాజం పట్ల బాధ్యతతో అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కింది, కావున అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు శ్రేణులు అన్ని మండలాల ఇన్చార్జీలు ఇక ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా గ్రామ గ్రామాన మండలలో జిల్లా కేంద్రంతో సహ జూలై 7న ప్రతి మాదిగ వాడల్లో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా ఏర్పాట్లు ఘనంగా చేసుకోవాల్సిందిగా పిలుపునిస్తూ, అదేవిధంగా మనకు అండగా నిలిచిన అన్ని వర్గాలను సన్మానం చెయ్యాలని పిలుపునిస్తూ, 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను వివరించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తున్నాం, టౌన్ నాయకులు రాచర్ల శరత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మావల మండల అధ్యక్షులు రోడ్డ గంగన్న మాదిగ, బొల్లారపు విట్టల్ మాదిగ, కృష్ణపల్లి రాజేశ్వర్ మాదిగ, చిన్నయ మాదిగ, రోడ్డ ప్రదీప్ మాదిగ, తారే రాజేశ్వర్ మాదిగ ప్రశాంత్ మాదిగ, నాని మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# లయన్స్ క్లబ్ డైమండ్ 320D భైంసా - కొత్త అధ్యక్షుడిగా కధం మోహన్ రావు పటేల్, ఏకగ్రీవంగా ఎన్నిక





లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుని సన్మానిస్తున్న వాడేకర్ లక్ష్మణ్,

భైంసా, జూన్ 27: అమృత్ తెలంగాణ బైంసా లయన్స్ క్లబ్ డైమండ్ 320D భైంసా శాఖకు కొత్త అధ్యక్షుడిగా కధం మోహన్ రావు పటేల్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సేవాధర్మాన్ని శ్రద్ధగా నిలబెట్టుకునే ఈ క్లబ్ గత కొన్ని సంవత్సరాలుగా భైంసా పట్టణంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. గతంలో ఈ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ ఏర్పాటు, ఏపీ నగర్ హై స్కూల్ కు టెలివిజన్ డొనేషన్, మాటేగామ్ స్కూల్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ, పిప్రి స్కూల్ కు టీవీ అందజేయడం వంటి విలువైన సేవలు నిర్వహించారు. అంతేకాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో హెల్త్ మరియు మెడికల్ క్యాంపులు, యువతలో చైతన్యం కోసం అవగాహన కార్యక్రమాలు కూడా సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో సెక్రటరీగా శేషరావు పటేల్, ట్రెజరర్గా డా. ముత్యాము రెడ్డి తదితర సభ్యులు కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్ గారికి, అలాగే అనిల్ దుగ్గే గారికి లయన్స్ క్లబ్ తరపున ఆత్మీయ సత్కారం చేసి, జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు. భవిష్యత్‌లో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, సమాజానికి ఉపయుక్తమైన సేవల ద్వారా క్లబ్ పేరు నిలబెట్టేందుకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు మోహన్ రావు పటేల్, తెలిపారు.

# పులిమాల కృష్ణరావుకు దళితరత్న అవార్డు



పెద్దవూర :అమృత్ తెలంగాణ: నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రానికి చెందిన జాతీయ విగ్రహాలు వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ఎంపిటీసీ మండల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావుకు దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. పులిమాల కృష్ణారావు గత కొన్ని సంవత్సరాలుగా దళిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హక్కుల కోసం, అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్నారు. ఆయన సేవలను, కృషిని గుర్తించిన శుక్రవారంహైదరాబాదు రవీంద్రభారతిలో సాంస్కృతిక కార్యక్రమాల చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదగా దళిత రత్న అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొంగరాల వెంకటేశ్వర్లు, కళాకారుడు కుక్కమూడి ముత్యాలు, మాదిగ జేఏసీ యూత్ అధ్యక్షులు కలకొండ పరమేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బనిగే విద్యాసాగర్, ఎంఇ ఎఫ్ రాష్ట్ర నాయకులు బోనిగా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లేపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీఓ



భువనగిరి :అమృత్ తెలంగాణ: పిల్లలకు రోజువారి మిడ్ డే మీల్స్ మెనూ ప్రకారం ఫాలోకావట్లేదని,అక్కడికి సిబ్బందిలను భువనగిరిఆర్ డి ఓ కృష్ణారెడ్డి హెచ్చరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇంటి నిర్మించుకునే వారిని ఇసుక ఎక్కడ నుండి తెచ్చుకుంటున్నారని అడగడం జరిగింది. అదే గ్రామంలో తీసుకుంటున్నామని అన్నారు.అక్కడ ఇసుక రేటు ఎక్కువగాఉందిఅని,ఆ గ్రామం సెక్రెటరీతో లబ్ధిదారులకు ఎంత ఇసుక అవసరం పడుతుందో తెలుసుకొని వారికి తక్కువ ధరకు వచ్చేలాచూడాలని,మేస్త్రీలతో మాట్లాడి తొందరగా కంప్లీట్ చేయాలని తెలిపారు.

# ప్రజావాణిలో స్పందన కరువై ఉన్నతాధికారికి ఫిర్యాదు



పెద్దకొడప్ గల్ :అమృత్ తెలంగాణ: ప్రజావాణికి స్పందన కరవై ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసిన సంఘటన కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగింది. వివరాల్లో వెళ్ళితే. పెద్ద కొడప్ గల్ మండల కేంద్రానికి చెందిన సర్కొండ్వార్ రమేష్ తన ఇంటి వెనకలా ఉన్న దోసపల్లి తులసిదాస్ తన ఇంట్లోనే వడ్రంగి మిషన్ పెట్టి పనులు చేస్తుండడంతో, ఆ పనిలో భాగంగా వచ్చిన శబ్దాలతో, దుమ్ము ధూళితో తమతో పాటు, కాలనీ వాసుల ఆరోగ్యాలు పాడవుతున్నాయని మర్చి23న తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో పిర్యాదు చేశారు. అయినా లాభం లేకపోవడంతో, విసుకొచ్చి మండల తహసీల్దార్ కార్యాలయ సందర్శనకు వచ్చిన సబ్ కలెక్టర్ కిరణ్మయికి గతంలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన దరఖాస్తును ఇచ్చి న్యాయం చేయాలని పిర్యాదు చేశాడు. ఈ దరఖాస్తు పై సబ్ కలెక్టర్ స్పందిస్తూ దరఖాస్తుపై విచారణ జరుపుతామని తెలిపారు.

# బస్తీ దవాఖానాల్లో నూతన వైద్యుల నియామకం



కంటేశ్వర్ :అమృత్ తెలంగాణ: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని బస్తీ దవాఖానాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. గతంలో జరిగిన నియామకాల్లో నాగారం, ఖానాపూర్ బస్తీ దావకానలలో ఇద్దరు రాజీనామా చేయగా, ఇంకొకటి బోధన్ లో నూతనంగా మంజూరు అయినది కాగా మొత్తం మూడు వైద్యాధికారుల పోస్టులకు ముగ్గురిని ఎంబిబిఎస్ అర్హత గల వారిని నియమించినట్లు తెలిపారు. వీరిలో డాక్టర్.రేణి మనీష్ కుమార్ గారిని (ఖానాపూర్) , డాక్టర్ టి ఆర్ శ్రావణ లక్ష్మి (బోధన్) డాక్టర్ మహమ్మద్ షాదాబ్ (నాగారం) బస్తీధవాకానాలలో పనిచేసే విధంగా నియామక పత్రాలు అందజేసినట్లు వైద్యాధికారిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ సమయపాలన పాటించాలని సూచించారు. బస్తీ ధవాకానకు వచ్చే వారు ముఖ్యంగా పేద ప్రజలు ,కూలీలు మురికివాడల్లో నివసించే ప్రజలని వారి ఆరోగ్యం కోసం పాటుపడాలనీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి



పెద్దకొడప్ గల్ :అమృత్ తెలంగాణ: రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును లోతుగా పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఈ విధంగా పరిశీలిస్తున్నారన్న విషయం పై అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా సదస్సు లో వచ్చిన బాబుల్ గావ్, బూర్గుపల్లి, కాటేపల్లి గ్రామాల్లో వచ్చిన బల్క్ దరఖాస్తులను తీసుకున్న పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆలా కాకుండా సింగిల్ గా ప్రతి ఒక్కరైతు దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకోవాలి సూచించారు. రెండు నెలల్లో రైతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ దశరథ్,నాయబ్ తహసీల్దార్ రవి కాంత్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాలొగొన్నారు.

# కనుమరుగవుతున్న మానవతా విలువలు




ముషీరాబాద్ అమృత్ తెలంగాణ: ప్రయివేట్, కార్పొరేట్ విద్యావ్యవస్థలతో మానవ విలువలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోతున్నాయని, చదువు సరుకుగా మారిందని, దీనికి ప్రభుత్వాలే ద్వారాలు తెరిచాయని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. విద్యను విధ్వంసం చేసే ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులు సరుకులుగా మారటంతో సమాజం విషవృక్షంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్నవాడు చదవనివారు ఒకే విధంగా ఉంటున్నారన్నారు. కార్పొరేట్ విద్య వల్ల మానవీయత పూర్తిగా నశించిందన్నారు. తల్లిదండ్రులను చంపుతున్న పిల్లలు, పిల్లలను చంపుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నా యన్నారు. చదువులో విలువలు లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. కమిటీ అధ్యక్షులు కె.చక్రధర్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో కనీసం 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలని కోరారు. ఇంటర్నేషనల్ స్కూల్ పథకాన్ని ఉపసంహరించుకోవాలని, 30 వేల పాఠశాలలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమీరెసి డెన్షియల్స్‌గా మార్చాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి బదులుగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను, పాలిటెక్నిక్ కళాశాలలను, ఐటీఐలను సమగ్రంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యాగాలు వచ్చే నైపుణ్యాలను నేర్పించాలన్నారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెజి.రాంచందర్ మాట్లాడుతూ..

గతంలో ధనికులు పేదలు అన్న తేడా లేకుండా ఒకే పాఠశాలలో చదివే వాతావరణం ఉండేదని, కానీ పాలకులు కావాలనే ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి, ధనికులకు ఒక విద్య, పేదలకు మరో విద్య అందేలా ప్రయివేటు, కార్పొరేట్ విద్యారంగానికి ఊతమిచ్చారని విమర్శిం చారు. ఈ ధర్నాలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొ.లక్ష్మీనారాయణ, కమిటీ భాగస్వామ్య సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల తనిఖీలు




అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: నకిలీ విత్తనాలు విక్రయించి నా,అధిక ధరలతో రైతులను ఇబ్బంది పెట్టినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని సీఐ నాగరాజు రెడ్డి విత్తన,ఎరువుల దుకాణదారులు ను హెచ్చరించారు. ఖరీఫ్ తరుణం లో రైతులు పెద్ద ఎత్తున విత్తనాలు కొనుగోలు చేస్తున్న క్రమంలో నకిలీ విత్తనాలకు తావివ్వకుండా పరిష్ట చర్యల్లో భాగంగా గురువారం మండలంలోని వినాయకపురం లో గల నంద గోపాల ఆగ్రో కెమికల్స్ లో పత్తి,మొక్కజొన్న విత్తనాల స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతు సోదరులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి,ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా అధిక ధరలకు అమ్మడం వంటి అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు.

## నోరా ఫతేహి.. స్పెషల్ షో అదుర్స్..!



బాలీవుడ్ స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది హాట్ బ్యూటీ నోరా ఫతేహి. మోడల్ గా కెరియర్ మొదలు పెట్టి మ్యూజిక్ వీడియోస్ తో బీ టౌన్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసిన ఈ అమ్మడు సౌత్ సినిమాల్లో కూడా స్పెషల్ అప్పియరన్స్ ఇస్తుంది. ఐటం సాంగ్స్ చేస్తే తనే చేయాలి అన్న రేంజ్ లో నోరా ఫతేహి గ్లామర్ షో ఉంటుంది. ఎలాగు అమ్మడు చేస్తున్న సాంగ్స్ కూడా సినిమాకు ప్లస్ అవుతున్నాయి.. సినిమాలు మంచి ఫలితాలు అందుకోవడంతో నోరాకి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. బాలీవుడ్ లో మాత్రమే కాదు తెలుగులో కూడా నోరా స్పెషల్ సాంగ్స్ అలరిస్తున్నాయి. స్టార్ సినిమాలో స్పెషల్ సాంగ్ అంటే ఎవరైనా హీరోయిన్ చేస్తే ఓకే లేదంటే నోరాని దించేస్తున్నారు మన వాళ్లు. ఈ అటెన్షన్ ని మరింత కొనసాగించాలని సినిమాలో సాంగ్స్ తోనే కాదు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా రెచ్చిపోతుంది నోరా ఫతేహి. రీసెంట్ గా ఫ్రెండ్స్ గ్యాంగ్ తో బోట్ షికారు వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన అమ్మడు లేటెస్ట్ గా రెడ్ హాట్ డ్రెస్ లో ఆడియన్స్ ని టెంప్ట్ చేసేలా అందాల కిక్ ఇస్తుంది. గ్లామర్ ట్రీట్ అందిచడంలో తన స్టైల్ వేరే అని చాటిచెబుతున్న నోరా తన ఫోటో షూట్స్ తో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూ వస్తున్న నోరాకి లేటెస్ట్ గా తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాలో ఛాన్స్ వచ్చినట్టు తెలుస్తుంది. అ సినిమాలో అమ్మడికి స్పెషల్ సాంగ్ ఆఫర్ ఇచ్చారట డైరక్టర్ క్రిష్. తెలుగులో బాహుబలిలో ఇరుక్కుపో సాంగ్ చేసి తెలుగు ఆడియన్స్ ని అలరించిన నోరా ఇక మీదట ఎలాంటి ఛాన్స్ వచ్చినా చేస్తానని అంటుంది. మ్యూజిక్ వీడియోస్ స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఆమె మోడల్ గా కూడా మంచి క్రేజ్ తెచ్చుకుంది. అయితే ఎక్కువగా అమెని స్పెషల్ ఐటం సాంగ్స్ తోనే క్రేజ్ తెచ్చుకోవడంతో అమ్మడికి అలాంటి అవకాశాలే ఇస్తున్నారు. ఏది ఏమైనా నోరా చేస్తున్న ఈ అందాల ప్రదర్శకి చూస్తుంటే అమ్మడికి హీరోయిన్ ఛాన్స్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఏముంది కొద్దిగా ప్రాక్టీస్ చేస్తే ఇప్పుడు డ్యాన్స్ చేసి అలరించినట్టే అప్పుడు యాక్టింగ్ తో కూడా ఆకట్టుకుంటుంది నోరా.

## చిన్న గౌను వేసుకున్న పెద్ద పాప..!



ఆర్జీవితో ఒక చిన్న ఇంటర్వ్యూ చేసి సూపర్ పాపులర్ అయిన భామ అరియానా గ్లోరీ.. ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ సీజన్ 4 ఛాన్స్ కూడా అందుకుంది. ఆ సీజన్ లో తన అదిరిపోయే స్ట్రాటజీలతో.. ఆట తీరుతో అందరిని మెప్పించింది. బిగ్ బాస్ ఇమేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకున్న భామల్లో అరియానా ఒకరు. బిగ్ బాస్ నుంచి వచ్చాక అరియానా రేంజే మారిపోయింది. హౌస్ లో ఉన్నప్పుడే ఆడపులి అనిపించుకున్న అరియానా షో తర్వాత వరుస ఛాన్సులతో సత్తా చాటుతుంది. బిగ్ బాస్ సీజన్ 4 తర్వాత బిగ్ బాస్ నాన్ స్టాప్ లో కూడా అరియానా అలరించింది. ఓటీటీ సీజన్ లో కూడా అరియానా తన మార్క్ చూపించింది. ఇక బిగ్ బాస్ సీజన్ 5లో ఎలిమినేటెడ్ కంటెస్టంట్స్ ఇంటర్వ్యూస్ చేయగా సీజన్ 6 కోసం ఆమె బీబీ కేఫ్ ఎపిసోడ్స్ చేస్తుంది. హౌస్ లో జరిగే విషయాల పట్ల తన పాయింట్ ఆఫ్ వ్యూ చెబుతూ ప్రతిరోజు రివ్యూ ఇస్తుంది అరియానా. దాదాపు హౌస్ లో ఉన్న కంటెస్టంట్స్ ఎంత సంపాదిస్తున్నారో బీబీ కేఫ్ ద్వారా రోజుకి భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందట అరియానా. ఇదేకాకుండా అమ్మడు తన సోషల్ మీడియా ఫోటోలతో ఇంకొంత క్రేజ్ తెచ్చుకుంటుంది. గ్లామర్ షోలో అషు రెడ్డి అంత కాకపోయినా తొడల అందాల వరకు చూపిస్తూ అదరగొడుతుంది అరియానా. లేటెస్ట్ గా అరియానా ఓ చిన్న గౌనులో ఇచ్చిన ఫోజులు తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అరియానా ఈ స్టిల్స్ సోషల్ మీడియాలో ఆమె ఫ్యాన్స్ ని తెగ నచ్చేశాయి. ఓ పక్క బీబీ కేఫ్ కి హోస్ట్ గా చేస్తూ మరోపక్క ఇలా సోషల్ మీడియాతో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది అరియానా. బిగ్ బాస్ వల్ల కెరియర్ సెట్ రైట్ చేసుకున్న వారిలో అరియానా ముందు వరసలో ఉంటుంది. యూట్యూబ్ యాంకర్ గా మొదలైన తన కెరియర్ ఇప్పుడు స్టార్ మా లో మోస్ట్ వాంటెడ్ బిగ్ బాస్ ఇంటర్వ్యూస్ హోస్ట్ గా క్రేజ్ తెచ్చుకుంది. మధ్య మధ్యలో అమ్మడు చేస్తున్న గ్లామర్ షో ఆమెకు ఎక్స్ ట్రా మైలేజ్ వచ్చేలా చేస్తున్నాయి. ఏది ఏమైనా బిగ్ బాస్ షో ద్వారా లాభ పడ్డ వారిలో అరియానా పేరు మారుమోగుతుంది. బిగ్ బాస్ కి వెళ్లాలనుకునే వారికి అరియానా ఆఫర్లు చూసే స్ఫూర్తి పొందుతారని చెప్పొచ్చు. ఎన్నాళ్లని ఇలా స్మాల్ స్క్రీన్ మీద ఉంటాం.. సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ చేయదా అంటే.. దానికి ఇంకాస్త టైం ఉంది. సరైన పాత్రలు రావాలి కదా అంటుంది అరియానా.

## బాలయ్య కోసం ఆ బ్యూటీని దించేస్తున్నారా?



నందమూరి బాలకృష్ణ 'అఖండ' బ్లాక్ బస్టర్ హిట్ తరువాత మళ్లీ ఫామ్ లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకొవడమే కాకుండా వసూళ్ల పరంగానూ బాలయ్య సినిమాల్లో సరికొత్త రికార్డుని సృష్టించింది. ఈ మూవీ అందించిన సక్సెస్ జోష్ లో వున్న నందమూరి బాలకృష్ణ అదే ఊపుతో 'క్రాక్' ఫేమ్ గోపీచంద్ మలినేని సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇటీవలే ఈ భారీ యాక్షన్ డ్రామాకు 'వీర సింహారెడ్డి' అనే టైటిల్ ని ఫైనల్ చేసిన విషయం తెలిసిందే. అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీలో నందమూరి బాలయ్య సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో మరింత పవర్ ఫుల్ గా కినిపించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీని 2023 సంక్రాంతికి భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు మేకర్స్ తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీని సంక్రాంతి బరిలో నిలుపుతామని ప్రకటించిన చిత్ర బృందం త్వరలో రిలీజ్ డేట్ ని ప్రకటించబోతోంది. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో వరలక్ష్మీ శరత్ కుమార్ మలయాళ నటి హనీ రోజ్ కన్నడ నటుడు దునియా విజయ్ లాల్ రవిశంకర్ చంద్రిక రవి నటిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ ని పూర్తి చేస్తున్న చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేసి త్వరలోనే ప్రమోషన్స్ ని ప్రారంభించబోతున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## బుల్లితెర భామ బోర్డర్ దాటేస్తుంది..!



కొంతమంది భామలు సిల్వర్ స్క్రీన్ పై మెరవాలన్న కలలు ఉన్నా వారికి అవకాశాలు రాకనో లేక వచ్చిన వాటితో సరిపెట్టుకోవాల్సి వచ్చో కానీ వెండితెర మీద కెరియర్ కొనసాగించలేదు. సిల్వర్ స్క్రీన్ పై లక్ కలిసి రాకపోయినా బుల్లితెర మీద మాత్రం సంచలనాలు సృష్టిస్తారు. స్మాల్ స్క్రీన్ పై స్టార్ కేజ్ తెచ్చుకున్న యాక్ట్రెస్ అంకిత లోఖండె. ఏక్తా కపూర్ సూపర్ హిట్ సీరియల్ పవిత్ర రిష్ట సీరియల్ లో నటించిన అమ్మడు ఆ తర్వాత వరుస సీరియల్స్ చేస్తూ సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఒకానొక దశలో బుల్లితెర మీద హయ్యెస్ట్ రెమ్యునరేషన్ అందుకున్న వారిలో అంకిత ఒకరిగా నిలిచారు. ఇక సీరియల్స్ చేస్తున్న టైం లోనే హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ తో కొన్నాళ్లు డేటింగ్ లో ఉంది అంకిత. అయితే ఏడాది తర్వాత వాళ్లిద్దరు మళ్లీ ఎవరి దారి వారు చూసుకున్నారు. అంకిత 2019లో మళ్లీ బిజినెస్ మ్యాన్ విక్కీ జైన్ తో ప్రేమలో పడ్డది. 2021లో అతన్ని పెళ్లాడింది. ఓ పక్క సీరియల్స్ లో చేస్తూనే మరోపక్క సినిమాల ప్రయత్నాలు చేసింది అంకిత. లీడ్ హీరోయిన్ గా కాకపోయినా మణికర్ణిక బాగి 3లో నటించింది అమ్మడు. స్మాల్ స్క్రీన్ పై కెరియర్ సూపర్ జోష్ లో ఉండగా సినిమాలు ఫోటో షూట్స్ మాత్రమే కాకుండా తన ఫోటో షూట్స్ తో ఆకట్టుకుంటుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com